BHARATH SAMACHAR DIGITAL

29, సెప్టెంబర్ 2025, సోమవారం

భారత్ సమాచార్

దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



భారత్ సమాచార్.నెట్, మహబూబ్ నగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్'ను కనిమెట్ట గ్రామంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతికుమార్ స్థానిక కార్యకర్తలతో కలిసి ఆసక్తిగా వీక్షించారు. కనిమెట్ట గ్రామంలోని బూత్ నంబర్ 245 వద్ద రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. ప్రధాని చెప్పినట్లుగా దేశ అభివృద్ధిలో ప్రతి భారతీయుని పాత్ర ఉంటుందని, ఈ కార్యక్రమం అందరి హృదయానికి హత్తుకునేలా మారిందని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డి. నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు

> చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ డి. జానకి

© 2025 Bharath Samachar